మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
శనివారం - 19 - ఏప్రిల్ - 2025 : పేజీలు 8

## కెకె పాళ్యం సబ్ స్టేషన్ ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన మంత్రి గొట్టిపాటి

○ హాజరైన మంత్రులు ఎమ్మెల్యే ఎంపీ తదితరులు



**గుడిబండ,ఏప్రిల్ 18,మనంన్యూస్:** గుడిబండ మండలం,కెకె పాళ్యంలో కొత్తగా ఏర్పాటు చేయనున్న 33/11కెవి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం నకు శుక్రవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ భూమి పూజ చేసారు.మంత్రులు అనగాని సత్యప్రసాద్ సత్యకుమార్ యాదవ్,సవిత,ఎంపీ పార్థ సారథి,ఎమ్మెల్యే ఎంఎస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి తదితరులకు

మిగతా 2లో

## జిల్లా ఇన్చార్జి మంత్రికి ఘన స్వాగతం పలికిన ఎంపీ అంబిక



అనంతపురం జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ శుక్రవారం అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేశాడు. ఉదయం అనంతపురం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కి చేరుకున్న మంత్రికి అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికాడు. ఎంపీ తోపాటు జిల్లా ఎమ్మెల్యేలు, కూటమి ప్రధాన నాయకులు మంత్రిని కలిశారు. అనంతరం మంత్రి అధ్యక్షతన జరిగిన కూటమి పార్టీల సమన్వయ కమిటీ సమావేశంలో

**అనంతపురం ఏప్రిల్ 18 మనం న్యూస్ :**



మిగతా 2లో

## నియోజకవర్గం ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

✦ మడకశిరలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభం ✦ ప్రజల ఋణం తీర్చుకోవాలి మంత్రులు



కరువు కాటకాలకు నిలయమైన,మారుమూల ప్రాంతం,కర్నాటక సరిహద్దులో ఉన్న మడకశిర నియోజక వర్గం ప్రజలకు మెరుగైన సేవలు అందించాల్సిందిగా రాష్ట్ర మంత్రులు తెలిపారు.మడకశిర పట్టణంలోని మధుగిరి రోడ్డులో ఎమ్మెల్యే,టీటీడీ పాలక మండలి సభ్యులు ఎంఎస్ కొత్తగా ఏర్పాటు చేసిన క్యాంపు కార్యాలయంను శుక్రవారం జిల్లా ఇంచార్జి,రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్,విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్,బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్,హిందూపురం ఎంపీ బికె పార్థసారథి తదితరులు కలసి ప్రారంభించారు.

**మడకశిర,ఏప్రిల్ 18,మనంన్యూస్:** ఈ సందర్బంగా వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కరానికి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం చక్కటి పరిస్కార వేదిక కావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘు నాథ్ రెడ్డి, ఎమ్మెల్యే ఎమ్మెల్యేలు కందికుంట వెంకటప్రసాద్,పరిటాల సునీత,పల్లె సిందూర రెడ్డి, దుగ్గ పాటి వెంకట ప్రసాద్,సురేంద్ర బాబు,ఎంఎస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి,రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్లు,పార్టీ శ్రేణులు, నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,పాల్గొన్నారు



### ధర్మవరం అభివృద్ధికి అంకిత భావంతో పనిచేస్తున్నాం..

## ప్రజారోగ్యానికే తొలి ప్రాధాన్యత

○ కుల,మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాల అమలు

○ రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

○ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

**ధర్మవరం ఏప్రిల్ 18 మనంన్యూస్ :** ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధి కోసం తాము అంకిత భావంతో పని చేస్తున్నామని,ప్రజా సమస్యలపై తక్షణమే స్పందిస్తూ పరిష్కరింప జేస్తున్నామనిరాష్ట్రవైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో

మిగతా 2లో



## వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలి




హిందూపురంలో ముస్లింలు భారీ ఎత్తున శాంతియుత నిరసన ర్యాలీ

**హిందూపురం టౌన్ ఏప్రిల్ 18 (మనం న్యూస్) :** శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం పట్టణంలో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ పట్టణంలోని వేలాదిమంది ముస్లిం సోదరులు శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. హిందూపురం పట్టణంలోని ముస్లింలు పార్టీలకతీతంగా చాలా పెద్ద ఎత్తున పాల్గొనడం విశేషం.



ర్యాలీలోకుల మతాలకతీతంగా, పార్టీల అతీతంగా పెద్ద ఎత్తున నాయకులు ప్రజలు పాల్గొన్నారు. బిజెపి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లో ఉన్న కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును రద్దు చేయాలంటూ నిరసన ర్యాలీ కు

మిగతా 2లో

## వెన్నపూసను కలసిన రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.వి రంగా రెడ్డి

**అనంతపురం,ఏప్రిల్ 18 మనంన్యూస్ :** అనంతపురంలోని వైఎస్ఆర్సీపీ పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్ర రెడ్డిని ఇటీవల నూతనంగా పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నియమితులైన గుంతకల్ నియోజకవర్గానికి సి.వి రంగా రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా వెన్నపూస రవీంద్రరెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ఆర్సీపీ పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతం దిశగా పని చేయాలని సూచించడం జరిగింది. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర కార్యదర్శి బి.కిరణ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి బిందె గురు ప్రసాద్ యాదవ్, రమణా రెడ్డి, మధుసూదన్ రెడ్డి,శ్రీనివాసులు యాదవ్, అన్వర్, శ్రీనివాస్ రెడ్డి, తిరుపాల్ రెడ్డి రాఫ్, బాషా పాల్గొన్నారు



## కెకె పాళ్యం సబ్ స్టేషన్ ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన మంత్రి గొట్టిపాటి

టిడిపి మండల కమిటీ,కెకె పాళ్యం టిడిపి నాయకులు,కార్యకర్తలు ఆధ్వర్యంలో గజ మాలతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజు ప్రత్యేక చొరవతో కెకె పాళ్యం నకు కొత్తగా విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరైన విషయం తెల్సిందేనన్నారు.కావున సబ్ స్టేషన్ నిర్మాణం పనులు వేగవంతం చేసి సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేసి కొత్త సబ్ స్టేషన్ ను వినియోగంలోకి తీసుకుని రావాల్సిందిగా మంత్రి సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మద్దకుంటప్ప,నాయకులు లక్ష్మనరసప్ప, జయరాం యాదవ్,దుర్గేష్, శివకుమార్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్,తదితరులు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, రైతులు,ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా ఇన్చార్జి మంత్రికి ఘన స్వాగతం పలికిన ఎంపీ అంబిక

జిల్లా అభివృద్ధి కోసం అందరం సమష్టిగా కృషి చేయాలని, ఒకే దిశలో ముందుకు సాగాలని ఈ సమావేశంలో నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, గుమ్మనూరు జయరాం, అమిలినేని సురేంద్రబాబు, బండారు శ్రావణి శ్రీ, అస్మిత్ రెడ్డి తో పాటు ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు, సింగనమల టూ మాన్ కమిటీ సభ్యులు ఆలం నరస, నాయుడు మొంటి మడుగు కేశవరెడ్డి, అహుడా చైర్మన్ టి.సి వరుణ్, టౌన్ బ్యాంక్ అధ్యక్షుడు మురళి, టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు, తెలుగుదేశం ముఖ్య నాయకులు, జనసేన ముఖ్య నాయకులు, బిజెపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## 20న బీచ్ కబడ్డీ జట్టు ఎంపిక...

**గుంతకల్లు ఏప్రిల్ 18 మనంన్యూస్** : అనంతపురం ఉమ్మడి జిల్లా బీచ్ కబడ్డీ జట్ల ఎంపిక ఈనెల 20వ తారీకున నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్ మరియు జాయింట్ సెక్రెటరీ రాఘవేంద్ర తెలిపారు. పురుషుల జట్ల మరియు మహిళల జట్ల ఎంపిక ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు గుంతకల్ లోని రైల్వే గ్రౌండ్ నందు సెలక్షన్స్ నిర్వహించబడును ఆసక్తి కలిగిన క్రీడాకారులు 944 1053041 మరియు 9966224669 పై నంబర్లు సంప్రదించవలసినదిగా తెలపడం అయినది ఎంపికైన జట్లు కాకినాడలో మే 2 నుంచి 4వ తేదీ వరకు జరిగే 12వ అంతర్ జిల్లాల బీచ్ కబడ్డీ ఛాంపియన్షిప్ జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

## నేడు గుడిబండలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర ను జయప్రదం చేయండి

- గ్రామ కార్యదర్శి ప్రకాష్



**గుడిబండ,ఏప్రిల్ 18,మనంన్యూస్:** నేడు శనివారం మండల కేంద్రమైన గుడిబండలో ఉదయం 8గంటలకు స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నందున ప్రజలు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా గుడిబండ మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆర్.ప్రకాష్ తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నేడు శనివారం ఉదయం స్థానిక గ్రామ పంచాయతీలో నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో గ్రామ శుభ్రత, మొక్కలు నాటడం, క్షేత్ర పర్యటనలపట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.కావున, అన్ని శాఖల ఉద్యోగులు, సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తప్పనిసరిగా పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేయవలసిందిగా అయన తెలిపారు. గుడిబండ గ్రామ పంచాయతీ పరిసరాలు,మన గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో భాగస్వాములు కావాల్సిందిగా పంచాయతీ కార్యదర్శి ప్రకాష్ కోరారు.

# వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలి

మొదటిపేజీ తరువాయి...

వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు మద్దతు తెలుపుతూ ర్యాలీలో పాల్గొన్నారు. అంతేకాకుండా ర్యాలీలో పాల్గొన్న ప్రజలకు త్రాగునీరు అరటి పండ్లు కూల్ డ్రింక్స్ ను పంపిణీ చేశారు. నిరసన కార్యక్రమంలో భాగంగా వైఎస్ఆర్సిపి నాయకులు నవీన్ నిచ్చల్, ఉషశ్రీ చరణ్, దీపిక వేణు రెడ్డి, వేణు రెడ్డి, చౌలూరు మధుమతి రెడ్డి, అమానుల్లా మరియు వైఎస్ఆర్సిపి నాయకులు, కౌన్సిలర్లు కార్యకర్తలు నిరసనలో పాల్గొని నిరసనకు మద్దతు తెలిపారు.పార్టీలకతీతంగా సిపిఐ నాయకులు కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, సిపిఐ నాయకులు, కార్యకర్తలు మరియు ఇతర పార్టీ నాయకులు నిరసన కార్యక్రమంలో పాల్గొని మద్దతు తెలిపారు.హిందూపురం పట్టణంలోని కూటమి ప్రభుత్వం కు చెందిన నాయకులు ఒకరిద్దరు తప్ప ఎవరూ కనిపించకపోవడం గమనార్హం.హిందూపురం పట్టణం ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ఈ ర్యాలీకి మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా పోలీస్ డిపార్ట్మెంట్ కు ముస్లిం పెద్దలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటూ పోలీసు వారి సేవ అభినందనీయమని మా శాంతియుత ర్యాలీకి అడుగడుగునా పూర్తి తమ వంతు సహాయ సహకారాలు అందించిన ఘనత పోలీస్ డిపార్ట్మెంట్‌కి చెందుతుందని, ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత నిరసన ర్యాలీకి తోడ్పడిన ప్రతి ఒక్క పోలీస్ ఆఫీసర్స్ కు, పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హిందూపురం పట్టణంలోని ముస్లింలు, హిందూపురం పట్టణం ఉలుమాలు, పట్టణ మసీదుల ముతవల్లీలు,రాజకీయలకు అతీతంగానాయకులు, ముస్లిం యువకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







## ధర్మవరం అభివృద్ధికి అంకిత భావంతో పనిచేస్తున్నాం.. ప్రజారోగ్యానికే తొలి ప్రాధాన్యత

శుక్రవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ పేద,మధ్య తరగతి ప్రజలు అనారోగ్యం బారిన పడినప్పుడు వారిపై భారంగా మారుతున్న వైద్య ఖర్చులు, ఆర్థిక ఇబ్బందులను తాము గమనిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఇప్పటివరకు రూ. 1.95 కోట్లకు పైగా సాయం అందించడం జరిగిందన్నారు. తాజాగా మరో రూ. 42 లక్షలు కలిపి మొత్తం రూ. 2.37 కోట్లు బాధితులకు అందించటం జరిగిందన్నారు.ఇది గత 10 నెలల్లో అభివృద్ధి పథంలో సాధించిన మైలురాయని ఆయన పేర్కొన్నారు. పేదలకు ఉచితంగా, నాణ్యమైన వైద్యం అందించేందుకు ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ముందస్తుగా ఆసుపత్రుల్లో చికిత్స పొందేలా ప్రోత్సహించడమే తమ లక్ష్యమన్నారు. అలాగే ఎల్.ఓ.సి. ద్వారా కూడా నిధుల మంజూరును వేగవంతం చేస్తున్నామన్నారు.తమ సేవలో కులం,మతం, రాజకీయ పార్టీలకు సంబంధం లేదన్నారు. ప్రజల అవసరాలే తమకు ముఖ్యమన్నారు.. ఎవరికైనా పేదలకు ఆరోగ్య సమస్యలు ఉంటే, తక్షణమే తమ కార్యాలయాన్ని సంప్రదించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ సమస్యల విషయంలో రాష్ట్ర స్థాయిలో చర్చలు జరుగుతున్నాయని, భూముల పేరు మార్పులు, వెబ్ల్యాండ్ సమస్యలు వంటి అంశాలపై జిల్లా కలెక్టర్‌తో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని ఆయన పేర్కొన్నారు. పరిష్కారానికి సమయం పట్టవచ్చు న్నారు. తమ దృష్టికి వచ్చిన ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. విద్య, ఉపాధి రంగాల్లో అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, 28 మంది మెరిట్ విద్యార్థులకు ఉచితంగా సివిల్స్ శిక్షణ, జాబ్ మేళాల్లో 5000 మందికి పైగా అప్లికేషన్లు, ఒక్కరోజులో 1800 మందికి ఉద్యోగాల భద్రత కల్పించడం జరిగిందన్నారు.ధర్మవరం లో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పూర్తయి త్వరలో ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నామన్నారు.అలాగే 10 పడకల డయాలసిస్ సెంటర్ ప్రారంభానికి కూడా సన్నాహాలు జరుగుతున్నా యన్నారు. 4 ఎకరాల్లో ఎలక్ట్రిక్ మహాప్రస్థానం నిర్మాణం ప్రారంభం కాబోతోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, షెడ్లు, బీసీ రుణాల అమలు. పీఎం కిసాన్ ద్వారా రైతులకు సోలార్ విద్యుత్, సాగునీటి పథకాలు,ఎక్స్టెండెడ్ మున్సిపల్ ఏరియాల్లో రోడ్లు, లైట్లు, తదితర అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు.ఆర్థిక స్థిరత్వం ఏర్పడుతున్నందున, గత 20-30 ఏళ్లుగా చెల్లించనిపరిహారాలనుకూడాత్వరలోచెల్లించేప్రక్రియనువేగవంతం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, మార్కెట్ యార్డ్ చైర్మన్ అంబటి అరుణశ్రీ, పట్టణ బీజేపీ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబ్లేస్, అంబటి సతీష్,కంచంలీలావతి, గిర్రాజ్ నగేష్, శ్యామ్ రావు, ఎర్రజోడు లోకేష్, మైనార్టీ నాయకులు కృష్ణాపురం జమీర్, వీర నారప్ప, చిగిచెర్ల ఓబిరెడ్డి పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డు చట్టాన్ని ఉపసంహరించుకోవాలి





**అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 18 మనంన్యూస్ :** ఆవాజ్ ఆధ్వర్యంలో స్థానిక టవర్ క్లాక్ దగ్గర ప్రజాశక్తి దినపత్రిక వక్ఫ్ చట్టంపై ప్రచురించిన ప్రత్యేక సంచిక విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి నగరంలోని అనేకమంది ప్రముఖులు హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్సీ గేయానంద్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి సర్కార్ చేస్తున్న మతతత్వ రాజకీయాల్లో భాగంగానే ఈ వక్ఫ్ చట్టాన్ని తీసుకొచ్చిందని దేశంలోని మైనార్టీలు ముస్లిం క్రైస్తవుల హక్కులు కాలరాసే పన్నాగాన్ని లౌకికవాదులు ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.రాంభూపాల్ మాట్లాడుతూ ఒక్క పార్లమెంటు సీటు ముస్లింలకు కేటాయించని బిజెపి ముస్లింల ఆస్తులు కాపాడుతామని చెప్పడం విడ్డూరంగా ఉందని అలాగే బిజెపి క్రైస్తవుల ముస్లింల విలువైన భూములను కార్పొరేట్ శక్తులకు ధారా దత్తం చేయడానికి పండిన పన్నాగమే ఈ వక్ఫ్ బోర్డు చట్టం అని తెలిపారు దీన్ని సిపిఎంగా తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు .దీనిపై దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని తెలిపారు. మాజీ ఉర్దూ అకాడమీ చైర్మన్ నయీమ్ మాట్లాడుతూ ఈ చట్టంపై చంద్రబాబు నాయుడు తన వైఖరి ఏమిటో స్పష్టం చేయాలని కోరారు .సిపిఐ జిల్లా నాయకులు నారాయణస్వామి మాట్లాడుతూ మతోన్మాద బిజెపి చేస్తున్న కుట్రలను సిపిఐ అడ్డుకుంటుందని హిందూ ముస్లిం క్రైస్తవులు ఐక్యమై ఇటువంటి కుటిల ప్రయత్నాలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు .సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ నల్లప్ప మాట్లాడుతూ వక్ఫ్ ఆస్తుల ద్వారా వచ్చే ఆదాయాన్ని పేద ముస్లింలకు అందించాల్సింది పోయి ఆస్తులనే కాజేసే పన్నాగం పన్నడం దుర్మార్గమని తెలిపారు .కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దాదా గాంధీ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపిని దించి లౌకిక ప్రభుత్వం ఏర్పడవలసిన అవసరం దేశానికి ఎంతైనా ఉందని తెలిపారు.మేయర్ వసీం మాట్లాడుతూ కోట్ల విలువైన వక్ఫ్ఆస్తులపై కార్పోరేట్,మతోన్మాద శక్తుల కన్ను పడడం మూలంగానే ఈ చట్టం బిజెపి తెచ్చిందని దీన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏకేఎస్ ఫయాజ్ మాట్లాడుతూ ఈ చట్టం ముస్లింలలో అభద్రతాభావాన్ని పెంచుతుందని దీన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈరోజు శుక్రవారం మధ్యాహ్నం నగరంలో 25 మసీదుల దగ్గర ప్రజాశక్తి పత్రికను పంపిణీ కార్యక్రమం చేయడం జరిగినది సుమారుగా 150 మంది కార్యక్రమంలో పాల్గొన్నారుఈ కార్యక్రమానికి మాజీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ రిజ్వాన్,ఆవాజ్ జిల్లా అధ్యక్షులు వలి ,సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు ,రైతు సంఘం నాయకులు చంద్రశేఖర్ ,ఐఎంఎం భాష ,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కృష్ణమూర్తి ,టిప్పు సుల్తాన్ సొసైటీ నాయకులు నజీద్ ,మసూద్,డివైఎఫ్ఐ నాయకులు నూరుల్లా నాయకులు ,కెవిపిఎస్ నాయకులు వెంకటేష్ ,జీవ , ఓబులేసు , ఎస్ఎఫ్ఐ నాయకులు పరమేష్ సిఐటియు నాయకులు నాగేంద్ర కుమార్ ముర్తుజా ,లతీఫ్ ,ఇర్ఫాన్,శ్రీన, ప్రజా సంఘ నాయకులు జాకీర్ ముత్యాల్ జాకీర్ ఆవాజ్ నాయకులు దాదు ఇమాం బాషా వలి కార్పెంటర్ ముబారక్ నూర్ భాషా శిక్షావలి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రులు గొట్టి పాటి రవికుమార్ అనగాని సత్యప్రసాద్ భరత్‌లకు ఘన స్వాగతం సన్మానం

– మాజీ ఎమ్మెల్యే ఈరన్న టిడిపి యువనాయకుడు సునీల్‌లు



**మడకశిర,ఏప్రిల్ 18,మనంన్యూస్:** రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా ఇంచార్జి,రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్,రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్ లకు మడకశిర మాజీ ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న,తనయుడు డాక్టర్ సునీల్ కుమార్,టిడిపి సీనియర్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు కలసి ఘన స్వాగతం పలికారు. మడకశిర నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అచ్చాక కొత్తగా ఏర్పాటుచేసిన విద్యుత్ సబ్ స్టేషన్ లు ప్రారంభో త్సవాలు,కొత్తగా పాలు సబ్ స్టేషన్ లు నిర్మాణంనకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు శుక్రవారం మడకశిరకు వస్తున్న సందర్భంగా శుక్రవారం కొడికొండ చెక్ పోస్ట్ వద్ద మాజీ ఎమ్మెల్యే ఈరన్న,టిడిపి యువ





నాయకుడు డాక్టర్ సునీల్,స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు మంత్రులను మర్యాద పూర్వకంగా కలసి తల పాగా పెట్టి, శాలువా కప్పి పూలబొకలు అందించి ఘనంగా సన్మాననిం చారు. ఈకార్యక్రమంలోమడకశిర మాజీ ఎంపీపీలు అశ్వర్థ రామప్ప,ఆదినారాయణ, మున్సి పల్ మాజీ చైర్మన్ ప్రకాష్,రైతు అధ్యక్షులు రాజ్ గోపాల్ తది తరులు,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# సకలమానవాళికి శాశ్వత మోక్షమార్గాన్ని ఇచ్చింది యేసుక్రీస్తే...

– గుడ్ ఫ్రైడే సందేశంలో పాస్టర్ ఇజ్రాయిల్ వెల్లడి – షారోన్ న్యూ జేరుషాలేం చర్చిలో ఘనంగా గుడ్ ఫ్రైడే

**శెట్టూరు ఏప్రిల్ 18 మనంన్యూస్ :** సకల మానవాళిపాపాలకు ప్రాయచ్చిత్తం చేసుకోవటానికి యేసు క్రీస్తు మరణించాడని తన ప్రాణత్యాగం ద్వారా మోక్షానికి మార్గాన్ని మార్గాన్ని అందించా డని పాస్టర్ ఇజ్రాయిల్ పేర్కొన్నారు. మండల పరిధిలోని అనుంపల్లిగ్రామం బాపూజీ నగర్ కాలనీలో ఉన్న షారోన్ న్యూ జేరుషాలేం ప్రార్థన మందిరంలో సంఘకాపరి పాస్టర్ జాషువా (చిన్నారావ్)ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే ను నిర్వహిం చారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ.. దేవుడు ఈ లోకాన్ని ఎంతో ప్రేమించాడని సర్వశక్తిమంతుడైన యేసు క్రీస్తు ఈభూమిపై మానవుల కోసం అన్ని సౌకర్యాలను సృష్టించి వాటిని వాడు



కొని మానవుడు బుద్దిమంతునిగా ఉండాలని మనిషిని తన చేతులతో ప్రతిరూపంగా సృష్టిం చాడు. మానవుడు ఏ పాపం లేకుండా పరిశు ద్ధునిగాతమకు విధేయులుగా జీవించాలని ప్రభువు ఆశించాడు.అయితే ఆది మానవులైన ఆదాము అవ్వసాతాను కుయుక్తులకు ఆకర్షితులై సృష్టించిన దేవుణ్ణి మరచి సాతాను ఆజ్ఞలను పాటించి శాపానికిఅనగానిత్యనరకానికివారసులగా మారా రు. ఐతే యేసుక్రీస్తు తాను సృష్టించిన బిడ్డలు నరక మార్గానికి వెళ్లడం ఇష్టంలేక మరలామోక్షానికి నా బిడ్డలను చేర్చాలనే సదుద్దేశంతోతన తండ్రియైన దేవునికి మానవునికి మధ్యలో ఉండి మానవులు చేసిన పాపాలకు ప్రాయచ్చిత్తంగా కల్వరి సిలువలో తమరక్తాన్ని చిందించి చివరకు ప్రాణత్యాగం చేసి మనవాళికోసంబలియాగం చేసి నిత్య జీవానికి మార్గంఅయ్యారు దీనినే గుడ్ ఫ్రైడే(శుభశు క్రవారం)అంటారనిఅక్కడిభక్తులకుతెలియ జేశారు. కార్యక్రమంలోఫాస్టర్‌నరేంద్ర, ఫాస్టరమ్మ, కరుణ మ్మ,శాంతమ్మ,విశ్వాసులుసహన, ఎప్సిభా, కమల మ్మ,సునందా,మోషే,జాషువా,లు పాల్గొన్నారు..

# లో ఓల్టేజి సమస్యలు తీర్చడానికి ప్రభుత్వం చర్యలు

– వైబి హళ్ళి కదిరేపల్లిలో 33/11కెవి సబ్ స్టేషన్ ప్రారంభం – మంత్రి గొట్టిపాటి రవికుమార్



**మడకశిర,ఏప్రిల్ 18,మనంన్యూస్**: లో ఓల్టేజి సమస్యలు తీర్చేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.మడకశిర మండలం, పంచాయతీ కేంద్రమైన వైబి హళ్లి,కదిరేపల్లి గ్రామాలలో నూతనంగా ఏర్పాటు చేసిన 33/11కెవి విద్యుత్ సబ్ స్టేషన్ల ను శుక్రవారం విద్యుత్ శాఖ మంత్రితో పాటు,జిల్లా ఇంచార్జి, రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్,బీసీ వెల్ఫేర్,జవుళి శాఖ మంత్రి ఎస్.సవిత, హిందూపురం ఎంపీ బికె పార్థసారథి, ఎమ్మెల్యే ఎంఎస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి,రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి,విద్యుత్ శాఖ అధికారులు కలసి స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్బంగా విద్యుత్ శాఖ మంత్రి మాట్లా డుతూ గ్రామాలలో,బోరు బావులు మోటార్లకు విద్యుత్ సరఫరాలో లో ఓల్టేజి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టడం జరిగింద న్నారు.రైతులకు విద్యుత్ సమస్యలు రాకుండా విద్యుత్ శాఖ అధికారులు,సిబ్బంది గట్టి చర్యలు తీసుకోవాల్సిందిగా అయన పలు సూచనలు, సలహాలు నిచ్చారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖఅధికారులు,సిబ్బంది,టిడిపి ప్రజాప్రతి నిధు లు, నాయకులు ,రైతులు,ప్రజలు పాల్గొన్నారు.




# దళితులపై అసభ్యకరంగా కులం పేరుతో దూషించిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డిమాండ్

**గార్లదిన్నె ఏప్రిల్ 18 మనం న్యూస్ :** మండలం పరిధిలో ని కనుంపల్లి గ్రామానికి చెందిన గొల్ల జానకి బీసీ మహిళ అదే గ్రామానికి చెందిన మాదిగ ప్రసాద్ ను దళితలను కించపరుస్తూ కులం పేరుతో చరవానిలో తిట్టిన ఆడియో సంభాషణ గత రెండు రోజుల నుంచి సోషల్ మీడియాలో వైరలైతుంది ఈ విషయం పైన ఈరోజు అనంతపూర్ కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, దళిత నాయకులు నిరసన వ్యక్తం చేశారు, ఆడియోలో మాట్లడిన తీరు, దళితులను కులంపేరుతో, తిట్టి రెవెన్యూ అధికారులను,పోలీసు వారిని తక్కువ చేసి, అవహేళనగా ,అసభ్యకరంగా ,మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము, ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తాము. ఇది ఎస్సీ ఎస్టీల ఆత్మగౌరానికి సంబంధించిన విషయము కావున పోలీసు వారు వెంటనే తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము, ఎస్సీ ఎస్టీ కేసు కట్టలేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం,ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్



మానిటరింగ్ కమిటీ సభ్యులు నెరమెట్ల ఎల్లన్న , డివిజనల్ సభ్యులు లోలూరు కుళ్లాయప్ప ,దళిత నాయకులు మంత్రి సుదర్శన్, తూముచెర్ల నర్సింహులు , రాళ్లపల్లి చంద్రశేఖర్, మరూరు నరేష్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# రంగనపల్లిలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు శంకుస్థాపన

– ముఖ్య అతిథులుగా మంత్రులు



**రొళ్ల,ఏప్రిల్ 18,మనంన్యూస్:** రొళ్ల మండలం,రంగనపల్లిలో కొత్తగా ఏర్పా టు చేయనున్న 33/11 కె వి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణంనకు శుక్రవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్,జిల్లా ఇంచార్జి, రెవెన్యూ శాఖ మంత్రిఅనగానిశక్తిప్రసాద్,బీసీసంక్షేమశాఖమంత్రి ఎస్. సవిత, హిం దూపురం ఎంపీ పార్థసారథి,ఎమ్మెల్యే ఎంఎస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ తిప్పే స్వామి,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి,రాష్ట్ర కుంచిటి వక్కలిగా సాధికారత కన్వీనర్ వీఎం పాండురంగప్పతదితరులుకలసిభూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలోవిద్యుత్,రెవెన్యూశాఖలఅధికారులు, సిబ్బంది, మండల కన్వీనర్ దాసిరెడ్డి,మార్కెట్‌యార్డ్‌చైర్మన్‌గురుమూర్తి,నాయకులురవికు మార్, రొళ్లకొండ రామకృష్ణ,నవీన్‌కుమార్,భరత్,పార్టీశ్రేణులు, కార్యకర్తలుప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ తుమ్మల మారమ్మకు ప్రత్యేక పూజలు

**గుడిబండ,ఏప్రిల్ 18,మనంన్యూస్:** మండల కేంద్రమైన గుడిబండ గ్రామ దేవత శ్రీ తుమ్మల మారమ్మ కు శు క్రవారం ప్రత్యేక పూజలు నిఘవహిం చినట్లు దేవస్తానం పూజారప్ప తిప్పే స్వామి తెలిపారు. ఉదయం అమ్మ వారికి వివిధ అభిషేకములు,కుంకుమర్చనలు జరిపి,వేప ఆకు, పూలులతో ప్రత్యేక అలంకరణ చేసి,నైవేద్యం సమర్పించి మహామంగళహారతీ,తీర్థ ప్రసాద విని యోగం గవించారు. ఈ కార్యక్ర మంలో ఈప్రాంతభక్తులేకాక బెంగ ళూరు, తుమకూరు, మధుగిరి,సిరా, హిరియు రు, చళ్ళకేర,పావగడ,మడకశిర నియో జక వర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులుఅధికసంఖ్యలో పాల్గొన్నారు.



# నూతన ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఏకగ్రీవ ఎంపిక

**ఓడిచెరువు, ఏప్రిల్ 18,మనంన్యూస్**: ఎమ్మార్పీఎస్, జిల్లా అధ్యక్షులు పలక అంజనేయులు, ఎం,ఇ ,ఎఫ్, జిల్లా అధ్యక్షులు నాగేంద్ర నాథ్, స్థానిక సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం, నూతన ఎమ్మార్పీఎస్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. మండలఎమ్మార్పీఎస్అధ్యక్షులుగా అచ్చుక్కగారి రామాంజనేయులు, ఉపాధ్యక్షులుగా బడిశం అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా మడకశిర రామాంజనేయులు, కోశాధికారిగా కొత్త మారప్ప, కార్యవర్గ సభ్యులుగా మరి కొంతమందిని ఎన్నుకున్నట్లు తెలిపారు. మండల సోషల్ మీడియా కన్వీనర్ గా కత్తి ఆనంద్ ను చేసినట్లు తెలిపారు. తమ మీద నమ్మకంతో తమకు బాధ్యతను అప్పగించిన, రాష్ట్ర, జిల్లా, నాయకుల అనుగుణంగా జాతి నిర్మాణం కోసం పనిచేస్తామని నూతన కార్య వర్గం తెలిపారు. తమకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక అభినందనలు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఎర్ర దొడ్డప్ప, అంజనప్ప, శ్రీనివా సులు, రామకృష్ణ, పలక గంగన్న, అ క్కులప్ప, భావన, ఎం ఈ ఎఫ్ నాయ కులు,నర్సింలు,రామంజి, కత్తి లక్ష్మీనారాయణ, తో పాటు పలువురు ఉన్నారు.



## అనంతకు విచ్చేసిన జిల్లా ఇంచార్జి మంత్రి టిజి.భరత్ స్వాగతం పలికిన ఎమ్మెల్యేలు



**అనంతపురం ఏప్రిల్ 18 మనం న్యూస్ ప్రతినిధి:** జిల్లా ఇంచార్జి, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ శుక్రవారం అనంతపురానికి విచ్చేశారు. స్థానికఆర్అండ్‌బి.బంగ్లాలోఅనంతపురం, కళ్యాణదుర్గం ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్,అమిలినేని సురేంద్ర బాబులు రాష్ట్ర మంత్రి టి. జి. భరత్ ను మర్యాద పూర్వకంగా కలిసారు. ఆయనకు పుష్పగుచ్చాలందించి స్వాగతం పలికారు. కార్యక్రమంలోజిల్లా టి.డి.పి.అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ పాల్గొన్నారు.

## 51మందికి రు.42 లక్షల సీఎంఆర్ఎఫ్ క్రింద సాయం

### చెక్కులు అందజేసిన రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్



**ధర్మవరం ఏప్రిల్ 18 మనం న్యూస్ :** సీ.ఎం.ఆర్.ఎఫ్.క్రింద ధర్మవరంలో 51మందికి రు. 42,04124 మంజూరు కావడంతో వాటి చెక్కులను శుక్రవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ లబ్ధిదారులకు అందజేశారు. పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ కింద అనారోగ్యంతో బాధ పడుతున్న పేద ప్రజలకు చెక్కులనుపంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు..

## కాఫీ పొడితో కరుణామయుడి చిత్రం



**చెన్నేకొత్తపల్లి ఏప్రిల్18 మనంన్యూస్ :** శుక్రవారం రోజు గుడ్ ఫ్రైడే సందర్భంగా, త్యాగానికి, ప్రేమకు, క్షమకు ప్రతీకగా నిలిచిన ఏసుక్రీస్తు త్యాగాన్ని స్మరించుకుంటూ, ఆయన ముఖారవిందాన్ని ఒక వినూత్న కళా రూపంలో అరకు కాఫీ పెయింటింగ్ ద్వారా పేరూరు డ్యాం మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల బాలుర గురుకుల పాఠశాల చిత్రకళా ఉపా ధ్యాయుడు శ్రీరాములు ఆవిష్కరించారు. ఇది కేవలం ఒక కళా రూపమేకాకుండా, ఆధ్యాత్మికతతో నిండిన స్మరణ కూడా అని తెలియజేశారు.

## నేడు పట్టణంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**హిందూపురం టౌన్ ఏప్రిల్ 18 మనంన్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు మునిసిపల్ కమీషనర్ సంగం శ్రీనివాసులు పేర్కొన్నారు.ప్రతినెల మూడవ శనివారం నిర్వహణలో భాగంగా ఏప్రిల్ 2025 మూడవ శనివారం నిర్వహిం చబడుచున్నామన్నారు. ఇందు మూలంగా యావన్మంది హిందూపురం పురపాలక సంఘం ప్రజానీకానికి తెలియజేయడం ఏమనగా వినియోగపడని ఎలక్ట్రానికి గృహో వకరణాలు కార్యాలయలలో నిరుపయోగంగా గల ఎలక్ట్రిక్ పరికరాల వలన పర్యావరణం కాలు ష్యమై భావితరాలకు ఎంతో హాని తలపెట్టే అవకాశం ఉన్నందున సదరు నిరుపయోగ ఎలక్ట్రానిక్ పరికరాలను సేకరించే కార్యక్రమం నిర్వహిం చబడుతున్నదని కమీషనర్ తెలిపారు. బాధ్యతాయుతమైన పురపాలక పౌరులకు విన్నవించుకోవడం ఏమనగా మీ దగ్గర గల నిరుపయోగ ఎలక్ట్రానిక్ పరికరములను మీ వార్డు సచివాలయం నందు ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ నందు కానీ హిందూపురం పురపాలక సంఘం కార్యాలయం నందు ఏర్పాటుచేసిన ప్రత్యేక కౌంటర్ నందు కానీ చేర్చాలని కోరారు.

# రాప్తాడు నియోజకవర్గ సమస్యలు పరిష్కరించండి

### - చెన్నేకొత్తపల్లి లో సోలార్ హబ్ ఏర్పాటు చేయాలి - పవన విద్యుత్ పరిశ్రమలు నెలకొల్పాలి
### - రాష్ట్ర మంత్రులకు ఎమ్మెల్యే పరిటాల సునీత వినతి - ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించిన మంత్రులు



**అనంతపురం ఏప్రిల్ 18 మనం న్యూస్ ప్రతినిధి :** రాప్తాడు నియోజక వర్గంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఎమ్మెల్యే పరిటాల సునీత మడకశిరకు విచ్చేసిన పలువురు మంత్రులకు వినతి పత్రాలు అందజేశారు. మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు క్యాంప్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన పలువురు రాష్ట్ర మంత్రులు ఆర్.అండ్.బి విశ్రాంతి భవనంలో జరిగిన రివ్యూ మీటింగ్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో పాల్గొన్న రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మలను ఎమ్మెల్యే సునీత కలిశారు. తన నియోజక వర్గంలో కొత్త విద్యుత్ సబ్ స్టేషన్లు, విద్యుత్ లైన్ల మార్పు, సోలార్ హబ్ ఏర్పాటు, విధ్యుత్ సిబ్బంది నియామకం వంటి అంశాలను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు వినతిపత్రం అందజేశారు. పలు గ్రామాల్లో 10 హెచ్.వి లైన్ నుంచి 25హెచ్.వి కి మార్చడంతో పాటు చెన్నేకొత్తపల్లి మండల పరిధిలో బీడుగా ఉన్న సుమారు 4 వేల ఎకరాల్లో.. సోలార్ హబ్ ఏర్పాటు చేయాలని కోరారు. కనగానపల్లి మండలంలో సోలార్, పవన విద్యుత్ పరిశ్రమలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా సిబ్బంది ఖాళీలు, సచివాలయం జెఎల్ఎం గ్రేడ్-2 ఖాళీలను భర్తీ చేయడానికి 40 ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు అవసరమని విజ్ఞప్తి చేశారు. మరోవైపు రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ను కలిసి తన నియోజకవర్గంలో ఇంటి పట్టాలు, అందుకు అవసరమైన స్థల సేకరణ గురించి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో రాచానపల్లి సర్వే నెం.34-1 లోఒక ఎకరం భూమి విలువ రు.22 లక్షల ప్రకారం నిర్ణయించి, 8మంది రైతుల నుండి 20ఎకరాలుభూసేకరణ చేసి ఆ 8మంది రైతులకు డబ్బులు చెల్లించలేదన్నారు. ప్రస్తుతం ఆ రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం పరిహారం చెల్లించాలని కోరారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితను కలిసి బీసీ హాస్టల్స్, ఎంజేపీ, మోడల్ పాఠశాలల్లో విద్యార్థులకు తగినన్ని బాత్ రూమ్ లు, టాయిలెట్స్, వంట గదులు నిర్మించాలని కోరారు. రామగిరి మండల కేంద్రంలో కొత్త బీసీ హాస్టల్ భవనం నిర్మించడం తో పాటు నసనకోట ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ కోర్సులు మంజూరు చేశారని.. ఈ ఏడాది నుంచి తరగతులు ప్రారంభించుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే సునీత చేసినవిజ్ఞప్తులపైముగ్గురుమంత్రులు సానుకూలంగా స్పందించారు. త్వరలోనే అన్ని సమస్యల్ని పరిష్కరిస్తామనివారు సునీతమ్మకు హామీ ఇచ్చారు.



# శివరంలో 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభం

### - ఎమ్మెల్యే ఎంఎస్ రాజును అభినందించిన మంత్రులు



**అమరాపురం,ఏప్రిల్ 18,మనంన్యూస్:** అమరాపురం మండలం,శివరం గ్రామంలో కొత్తగా నిర్మించిన 33/11కెవి విద్యుత్ సబ్ స్టేషన్ ను శుక్రవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్,రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్,బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత,ఎంపీ పార్థసారథి,ఎమ్మెల్యే రాజు,మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి తదితరులు కలసి ప్రారంభించారు. మడకశిర నియోజక వర్గంలో లో ఓల్టేజి సమస్య పరిష్కరానికి ఎమ్మెల్యే రాజు కృషి ఎంతో అమోగమని మంత్రులు ప్రశంసిస్తూ అభినందించారు.అతి తక్కువ సమయంలోనే రైతుల సమస్యలను తెలుసుకుని, వాటిని పరిష్కరించేందుకు సబ్ స్టేషన్లు నిర్మించడంపట్ల శివరం పంచాయతీ రైతులు ఎమ్మెల్యే రాజుకు ధన్యవాదాలు తెలియజేసారు.శివరం గ్రామానికి విచ్చేసిన మంత్రులు, ఎంపీ,ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్సీ తదితరులకు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికి,భారీ ఎత్తున సన్మానించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్,రెవెన్యూ శాఖ అధికారులు,సిబ్బంది మండల కన్వీనర్ గణేష్,బీసీ సెల్ నాయకుడు మారుతి ప్రసాద్,పార్టీ శ్రేణులు,నాయకులు,రైతులు,ప్రజలు పాల్గొన్నారు.



## గుత్తి చెరువుకి నీరు అందించాలని మంత్రి భరత్‌ని కోరిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుత్తి రూరల్ ఏప్రిల్ 18 మనం న్యూస్ :** అనంతపురం ఆర్ అండ్ బి అతిథి గృహం నందు జిల్లా ఇంచార్జ్ మంత్రి టీజీవి భరత్, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్ సమక్షంలో శుక్రవారం జిల్లా ప్రజాప్రతినిధులు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం హాజరై గుంతకల్లు నియోజకవర్గం గుత్తి చెరువుకు నీళ్లు తీసుకురావడానికి 2కోట్ల రూపాయలు నిధులు విడుదల చెయ్యాలని అలాగే నియోజకవర్గంలోని పలు గ్రామాల అభివృద్ధికి సహకరించాలని మంత్రి టి జి వి భరత్ ని కోరడం జరిగింది. ముందుగా గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం జిల్లా ఇన్చార్జి మంత్రి టీజీవి భరత్‌కి పుష్పగుచ్చం అందజేసి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ప్రజా ప్రతినిధులు, అనంతపురం పార్లమెంట్ సభ్యులు, వివిధ ప్రభుత్వ అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# గుండుమల అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి

– సీఎం చంద్రబాబు హామీలు అమలుకు చర్యలు – విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు శంకుస్థాపన – మంత్రులు



**మడకశిర,ఏప్రిల్ 18,మనంన్యూస్:** గుండుమల అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర మంత్రులు తెలిపారు. మంత్రులు, ఎంపీలకు స్థానిక మాజీ సర్పంచ్ గుండుమల చంద్రప్ప ఆధ్వర్యంలో స్థానిక నాయకులు,పార్టీ శ్రేణులు,గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. భారీ ఎత్తున సన్మానించారు. గుండుమలలో కొత్తగా 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం మంజూరు చేసిన విషయం తెల్సిందే. శుక్రవారం ఎమ్మెల్యే,టీటీడీ పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజుతో పాటు మంత్రులు గొట్టిపాటి రవికుమార్,అనగాని సత్యప్రసాద్,సత్యకుమార్ యాదవ్,ఎస్.సవిత, ఎంపీ పార్థసారథి, టిడిపి జిల్లా కన్వీనర్ ఆంజనప్ప, మాజీ ఎమ్మెల్సీ తిప్పే స్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, స్థానిక మాజీ సర్పంచ్ గుండుమల చంద్రప్ప,మండల కన్వీనర్ లక్ష్మీ నారాయణ,తదితరులు కలసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ గుండుమలకు కొత్తగా మంజూరైన 33/11 కె వి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాల్సిందిగా మంత్రి సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. అదేవిదంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెంచిన పెన్షన్ నగదు పంపిణికి గుండుమలకు సీఎం చంద్ర బాబు వచ్చిన సందర్బంగా సీఎం ఇచ్చిన ప్రతి హామీని తుచా తప్పకుండ అమలు చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. గుండుమల అభివృద్ధికితమవంతుబాధ్యతగా ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్సీలు పాటుపడాల్సిందిగా మంత్రులుకోరారు. ఈసందర్బంగావారుఇద్దరినీఅభినందించారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# మంత్రి టీజీవీ భరత్‌ను మర్యాదపూర్వకగా కలిసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జైరామ్

**గుత్తి రూరల్ ఏప్రిల్ 18 (మనం న్యూస్):** అనంతపురం ఆర్ అండ్ బి అతిథి గృహం నందు జిల్లా ఇంచార్జ్ మంత్రి టీజీవి భరత్, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్ సమక్షంలో శుక్రవారం జిల్లా ప్రజాప్రతినిధులు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం హాజరై గుంతకల్లు నియోజకవర్గం గుత్తి చెరువుకు నీళ్లు తీసుకురావడానికి 2కోట్ల



రూపాయలు నిధులు విడుదల చెయ్యాలని అలాగే నియోజకవర్గంలోని పలు గ్రామాల అభివృద్ధికి సహకరించాలని మంత్రి టి జి వి భరత్ ని కోరడం జరిగింది. ముందుగా గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం జిల్లా ఇన్చార్జి మంత్రి టీజీవిభరత్‌కిపుష్పగుచ్చంఅందజేసి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ప్రజా ప్రతినిధులు, అనంతపురం పార్లమెంట్ సభ్యులు, వివిధ ప్రభుత్వ అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డు బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలి



**హిందూపురం టౌన్ ఏప్రిల్ 18 (మనం న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన వక్స్ బోర్డు బిల్లును వ్యతిరేకిస్తూ ముస్లిమ్ సోదరులు శుక్రవారం పట్టణములో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ శాంతి ర్యాలీకి శ్రీ సత్య సాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు యం యచ్ ఇనాయతుల్లా ,హిందూపురం కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ యం.ఇ కిఫాయతుల్లా పాల్గొని మద్దతు పలికారు. శుక్రవారం పట్టణములోని అన్ని మసీదుల్లో ప్రార్థనలు జరుపుకొన్న అనంతరం హిందూపురం పట్టణంలోని అన్ని వార్డుల నుండి వచ్చిన మైనారిటీ నాయకులు వేలాది మంది అల్ హిలాల్ పాఠశాల వద్దకు చేరుకొని అక్కడ నుండి

**డిసిసి అధ్యక్షులు ఇనాయతుల్లా డిమాండ్**

అంబేద్కర్ సర్కిల్ మీదుగా మేళాపురం సర్కిల్ వరకుర్యాలీచేపట్టారు. ఈసందర్భంగా డిసిసి అధ్యక్షులుఇనాయతుల్లామాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వాలతో కానీ కేంద్ర ప్రభుత్వంతో గాని ముస్లిం పెద్దలు పలానా సమస్య ఉందని ప్రస్తావించ లేదన్నారు. అయినప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్దేశ్య పూర్వకంగా వక్ఫ్బర్డ్ బిల్లును తీసుకురావడం పూర్తిగా వ్యతిరేకిస్తున్నా మని తెలిపారు. ఈ బిల్లును వెంటనే ఉపసంహరిం చుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో రాబోవు కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

# శాస్త్రీయ నృత్య కళాకారులకు గిన్నిస్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డు



**ధర్మవరం ఏప్రిల్ 18 మనం న్యూస్ :** ధర్మవరం పట్టణానికి చెందిన శ్రీ లలిత నాట్య కళానికేతన్ కు చెందిన 12 మంది శాస్త్రీయ నృత్య కళాకారులు గిన్నిస్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డును సాధించడం విధితమే. కాగా వారిని స్థానిక ఎన్.డి.ఏ. కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సత్కరించారు. ధర్మవరం శ్రీ లలిత నాట్య కళా నికేతన్ నాట్య గురువులు బాబు బాలాజీ, కమల బాలాజీ రామ లాలిత్యల శిష్య బృందం వారు 2023లో హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన కూచిపూడి మహా బృంద నాట్యంలో పాల్గొని గిన్నీస్ వరల్డ్ రికార్డును సాధించడం జరిగింది. వారికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ సత్కరించి సర్టిఫికెట్‌లు, మెడల్స్,అందజేశారు. నాట్య గురువు బాబు బాలాజీ కృషిని మంత్రి కొనియాడారు. కాగా గిన్నిస్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డు సాధించిన 12 మంది మంత్రి సత్యకుమార్ యాదవ్ సమక్షంలో కూచిపూడిఝానుతశబ్దంఅనేనాట్యాన్ని ప్రదర్శించారు. నాట్యంచేసినకళాకారులనుమంత్రి ప్రశంసించారు. గిన్నిస్‌బుక్అఫ్‌వరల్డ్ రికార్డుతో ధర్మవరం నియోజక వర్గంకు మంచి గుర్తింపు వచ్చిందని నాట్య కళాకారులను కొనియాడారు. భవిష్యత్తు లో మరిన్ని మంచి అవకాశాలు లభించగలవని మంత్రి ఆశీర్వదించారు. కాగాతమశిష్యులను సన్మానించడం పట్ల నాట్య గురువులు బాబు బాలాజీ, రామ లాలిత్య లు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి సత్యకుమార్ యాదవ్ కు ధన్యవాదాలు తెలిపారు.

**సత్కరించిన మంత్రి సత్యకుమార్ యాదవ్**

# టిడిపి కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన గుమ్మనూరు నారాయణస్వామి



**గుంతకల్లు ఏప్రిల్ 18 మనంన్యూస్ :** నక్కన దొడ్డి గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి కార్యకర్త ఈడిగ గోవిందు అకాల మరణం చెందారని తెలుసుకున్నగుంతకల్ మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి నక్కనదొడ్డి గ్రామానికి వెళ్లి ఆయన పార్తివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యంగా ఉండాలని మనోధైర్యాన్నికల్పిస్తూ10వేలరూపాయలుఆర్థిక సాయం అందజేశారు. ఆయన కుటుంబానికితెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండ ఆనంద్, తలారి మస్తానప్ప,చిప్పగిరి ప్రతాప్,కౌన్సిలర్ ఉడధాల ప్రభాకర్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందించిన గుమ్మనూరు ఈశ్వర్



**గుత్తి రూరల్ ఏప్రిల్ 18 మనంన్యూస్:** గుత్తి మండలం ఇసురాళ్లపల్లి గ్రామానికి చెందిన పర్వత అధిరోహకుడు (ట్రెక్కింగ్ మాస్టర్ ) ఉపేంద్ర కు తాను రష్యాలో ఉన్న మౌంట్ ఎల్బ్రస్ పర్వతాన్ని అధిరోహించడానికి వెళుతున్నాను తనకు అండగా నిలవాలని ఇటీవల గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి మరియు గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్‌ని సంప్రదించగా ఆయన తప్పకుండ అండగా ఉంటానని ఆరోజు మాట ఇవ్వడం జరిగింది, ఇచ్చిన మాట ప్రకారం శుక్రవారం గుత్తి పట్టణం నందు ఉపేంద్రకి గుమ్మనూరు ఈశ్వర్ 30,000 వేల రూపాయలు ఆర్థికసహాయంఅందజేసిఅండగానిలిచారుఈసందర్భంగాఉపేంద్ర గుమ నూరుఈశ్వర్‌కిహృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.. కార్యక్రమం లోగుత్తి పట్టణ, మండలం కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిట్రవట్టి గ్రామంలోని నూతన వధూవరులను ఆశీర్వదించిన గుమ్మనూరు బ్రదర్స్...

**గుంతకల్లు ఏప్రిల్ 18 మనంన్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులుగుమ్మనూరుజయరాంఆదేశాలమేరకుశుక్రవారంసోదరులు గుమ్మనూరుశ్రీనివాసులు,గుమ్మనూరునారాయణస్వామిహోలహర్వి మండలం నిట్రవట్టిగ్రామానికి చెందిన హోలహర్వి మండల జడ్.పి.టీ.సి. లింగప్ప ఆహ్వానం మేరకు నూతన వధూవరులు రూప గోపాల్ లను ఆశీర్వదించి వారి పెళ్లికి కానుకగా1లక్షరూపాయలుఅందజేసివారినిఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ బీమాచౌదరి, బాపురం ప్రెసిడెంట్ నాగేంద్రప్ప, బిలేహాళ్ ప్రెసిడెంట్ ఉల్లిగప్ప,చిప్పగిరి ప్రతాప్, నందీశ్వర్, పరశురాం, ప్రభాకర్,తలారి మస్తానప్ప,మస్తాన్ కూటమి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## ఎస్సీ లబ్ధిదారులపై వేధింపులు తగదు

– ఎమ్మార్పీఎస్ యూత్ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు



**అనంతపురం అగ్రికల్చర్ ఏప్రిల్ 18 మనంన్యూస్ :** బ్రహ్మసముద్రం మం డలం వెస్ట్ కోడి పల్లి గ్రామంలో భూస్వామి వేధింపులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న లబ్ధిదారులకు అండగా ఉంటామని ఎమ్మార్పీఎస్ యూత్ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చట్ట ప్రకారం ల్యాండ్ సీలింగ్ కింద భూమి పొందిన లబ్ధిదారులు రామప్ప కుమారుడు చిన్నమల్లప్పకు భూస్వామి నాగభూషణం గౌడ్ కుమారుడు శంకర్ గౌడ్ భూమి ఇవ్వకుండా దాదాపు 50 సంవత్సరాల నుంచి భూమి అనుభవించుకోవడం, భూమికావాలని అడుగుతున్న చిన్న మల్లప్ప కుటుంబంపై దాడులు చేయడం సమంజసం కాదని నాగరాజు పేర్కొన్నారు. చిన్న మల్లప్ప భూమి కావాలని ఒత్తిడి చేస్తున్న సమయంలోనే శంకర్ గౌడ్ ఉద్దేశపూర్వకంగా భూమి ఇవ్వకూడదనే దురుద్దేశంతో కేసు వేయడం అతని దుర్బుద్ధికి నిదర్శనం అన్నాడు. చిన్న మల్లప్ప కుటుంబానికి న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామని నాగరాజు తెలిపారు.

## గుత్తిలో పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడులు



**గుత్తి రూరల్ ఏప్రిల్ 18 మనంన్యూస్ :** అనంతపురం జిల్లా గుత్తి మండలం రజాపురం గ్రామ సమీపంలోని పంటపొలాలలో పేకాట స్థావరంపై శుక్రవారం సీఐ వెంకటేశ్వర్లు తమ పోలీస్ సిబ్బందితో కలిసి మెరుపు దాడులు చేశారు. పేకాట ఆడుతున్నారని తమకు రాబడిన సమాచారం మేరకు సీఐ సిబ్బందితో కలిసి ఈ దాడులు నిర్వహించామన్నారు. ఐదు మంది పేకాట రాయులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.17వేల నగదు, పేక ముక్కలను స్వాధీనం చేసుకుని సీజ్ చేశామన్నారు.

## సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని కలిసిన అంబిక

**అనంతపురం ఏప్రిల్ 18 మనంన్యూస్ :** నెల్లూరు పర్యటన సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా వేదాయపాళెలోని వారి క్యాంప్ కార్యాలయంలో కలిసిన అనంతపురం పార్లమెంట్ సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ.ఆత్మీయతతో ఆహ్వానించిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. ఈ భేటిలో పలు రాజకీయ అంశాలు, ప్రజా సమస్యలు, అభివృద్ధి ప్రాధాన్యత అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.



# హక్కుల సాధనం కోసం బీసీలు ఐక్యతను చాటుకోవాలి

వైసీపీ పాలనలో బీసీ నిధుల దుర్వినియోగం.. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్



**ధర్మవరం ఏప్రిల్ 18 మనంన్యూస్:** హక్కుల సాధనం కోసం బీసీలు ఐక్యతను చాటుకోవాలని, అప్పుడే సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ధర్మవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. పట్టణంలోని పోలా ఫంక్షన్ హాల్ లో శుక్రవారం జరిగిన బీసీల సదస్సులో మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కాగా మహిళ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలుగా నియమితులైన సంకారపు జయశ్రీ పాల్గొని రాష్ట్రంలో బిసి సంఘము ప్రాధాన్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మంత్రితో పాటు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శంకర్రావు, విశ్రాంత ఐపీఎస్ అధికారి చిరంజీవి, జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నామాల శంకర్, రాష్ట్ర నాయకులు క్రాంతి కుమార్, ఏపీ సీడ్ కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య,టిడిపి పట్టణ అధ్యక్షుడు పరిసే సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ హక్కులపై పోరాట ప్రతిభను చైతన్య పరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బీసీ లు ఐక్యంగా ఉన్నప్పుడే ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి సంఖ్యాబలం పెంచుకునే అవకాశం ఉంటుందన్నారు. చట్టసభల్లో బీసీల గురించి ప్రస్తావించిన మహనీయుడు దివంగత నందమూరి తారక రామారావుయని ఆయన గుర్తు చేశారు. బీసీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించింది వైసిపి ప్రభుత్వమేనని ఆయన దుయ్యబట్టారు. బీసీల పిల్లలను ఉన్నత చదువులు చదివించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంతేకాక బీసీలు రాజకీయాల్లో రాణించాలని మంత్రి కోరారు. ఇలాంటి సభలు తరచూ నిర్వహించి బీసీల ఐక్యతను చాటాలనిపేర్కొన్నారు.. రాష్ట్ర బీసీ సంఘం మహిళ అధ్యక్షురాలుగా సంకారపు జయ శ్రీ ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆమెను ఘనంగా సన్మానించారు.కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ దివంగత ఎన్. టి.రామారావు బీసీ లకు 33 శాతము రిజర్వేషన్ కల్పించారన్నారు. పోరాటాలు ఆత్మ స్థైర్యాన్ని ఇస్తాయని తెలిపారు. బీసీలంతా ఏకమైతే డిమాండ్లు సాధించుకో గలుగుతామని తెలిపారు.. కార్యక్రమంలో నాయకులు బీసీ నాయకులు గిర్రాజు రవి, పోలా ప్రభాకర్, డాక్టర్ వివేక్ కుల్లాయప్ప, ముదిగుబ్బఎంపీపీఆదినారాయణయాదవ్,ముత్తుకూరు బీబీ, నాగూర్ హుస్సేన్ తోపాటువందలాదిమంది బీసీ సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖలో పని చేస్తున్న మిటర్ రిడర్స్ లను ఆదుకోండి

– సంస్థలోనే ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలి – రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టి పాటికి వినతి – ఏపీ మీటర్ రీడర్స్ యూనియన్ నాయకులు



**మడకశిర,ఏప్రిల్ 18,మనం న్యూస్:** విద్యుత్ శాఖకు సంబంధించి మీటర్స్ రీడర్స్ లను ప్రభుత్వం ఆదు కోవాలని కోరుతూ శుక్రవారం మడకశిరకు వచ్చిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు ఏపీ మీటర్ రీడర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నాయకులు వినతి పత్రం అందించి కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పని చేస్తున్న మిటర్ రిడర్స్ ఎదుర్కొంటున్న సమస్యలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కెంద్ర ప్రభుత్వం అదెశాలమేరకు అదాని సంస్థ రిచార్జి స్మార్ట్ మిటర్లు బిగించుకుంటూ పొతున్నందువలన మిటర్ రిడర్స్ అందరికీ ఉపాధి కొల్పొవలసిన పరిస్థితి వస్తుందన్నారు.దింతో మా కుటుంబ సభ్యుల పోషణ భారమవుతుందన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తమకు విద్యుత్ శాఖ సంస్థలోనే ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాల్సిందిగా వారు కోరారు.అదే విదంగా తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఎప్కో అకౌంట్ ద్వారా వెతనాలు ఇవ్వాలన్నారు.శ్రీ సత్యసాయి జిల్లా లోని కాంట్రాక్టర్ రెండు మూడు నెలలు నుంచి తమకు జితాలు సక్రమంగా ఇవ్వడం లేదన్నారు.మీటర్ రీడర్స్ విన్నపానికి స్పందించిన మంత్రి మీ సమస్యపై మాట్లాడుతానని మంత్రి ఓ ఎస్ డికి తెలిపారు. ఈ కార్యక్రమంలో మీటర్స్ రీడర్స్ యూనియన్ నాయకులు బి. దస్తగిరి, అనంతపురం ఉమ్మడి జిల్లా మిటర్ రిడర్స్ కొశాధికారి సలీం బాషా, రాష్ట్ర నాయకులు బాబా, మడకశిర మిటర్ రిడర్ అధ్యక్షులు లోకేష్, నాయకులు మహబూబ్ బాషా, నార్పల కిశోర్ నాయుడు,తదితర మిటర్ రిడర్స్ లు పాల్గొన్నారు.

# ముత్తేపల్లిలో వీర ముత్తప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన

– కనుల పండువగా అయిదు రోజులపాటు పూజాది కార్యక్రమాలు



**అగళి, ఏప్రిల్ 18 మనంన్యూస్:** మండల పరిధిలోని ముత్తేపల్లి గ్రామంలో కుంచిటిగ (జీరిగేనవరు)నూతనంగా నిర్మించిన దేవాలయంలో వీరముత్తప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలను ఈనెల14, 15,16, 17,18, తేదీలలో ఐదు రోజులపాటు నిర్వహించినట్లు ఆలయమండలి సభ్యులతో పాటు దేవాలయం పూజారులు, గౌడ్ లు, అన్నదమ్ములు, పిల్లగుండ్లు,కొనుగాటనహళ్లికి చేరిన అన్నదమ్ములు, ఆడబిడ్డలు, బంధువులు, గొల్ల గౌడ్ లు,శాన్ బోగులు,12 కైవాడస్తులు,గ్రామ ప్రజలు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆదివారం సాయంత్రం ముత్తేపల్లి గ్రామం నుంచి సిద్ధరబెట్టకు వెళ్లి గంగాజలం తీసుకుని వచ్చారు. 14వ తేదీ సోమవారం గంగపూజ మహా మంగళ హారతి జలది ఉత్సవ కార్యక్రమం అనంతరం తీర్థ ప్రసాదాల పంపిణీ చేసారు,15వ తేదీ మంగళవారం కంకణం కలశపూజ పంచామృతాభిషేకం గణపతి హోమం యాగ మండప ప్రవేశం మహా మంగళ హారతి,అన్న ప్రసాదం పంపిణీ చేశారు. 16వ తేదీ బుధవారం యోగేశారాధన మూర్తి జపం నవగ్రహపూజ గణపతి పూజ హోమం ధ్వజస్తంభం ప్రతిష్టాపన కార్యక్రమం ప్రసాద వినియోగం చేశారు. సాయంత్రం వాస్తు హోమం అభ్యర్థన హోమం నిర్వహించారు. 17వ తేదీ గురువారం యోగేశారాధన మూర్తిజపం మూర్తి హోమం మహాప్రస్థానం కళశ హోమం మంగళ హారతి ప్రసాదం పంపిణీ సాయంత్రం నాంది హోమం నవ నాగ హోమం మృత్యుంజయ హోమం మహా మంగళహారతి అన్న ప్రసాద పంపిణీ చేయడం జరిగింది. 18వ తేదీ శుక్రవారం యోగ ఆరాధన స్వామి ప్రతిష్టాపన ప్రతిష్టాపన హోమం కూష్మాండ హోమం మహా మంగళహారతితదితరప్రత్యేక పూజ కార్యక్రమాలనునిర్వహించారు.విగ్రహప్రతిష్టాపన కార్యక్రమాలుజరిగినన్ని రోజులు వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు.ఈ ప్రతిష్టాపన కార్యక్రమాలు కనుల పండువగా అత్యంత వైభవంగా హనుమంతనాథ స్వామీజీ సారథ్యంలో ఎటువంటి ఆటంకాలు లేకుండా ఇంతకు ముందెన్నడు లేనివిధంగా కనీ వినీ ఎరగని రీతిలో వీరముత్తప్ప స్వామివారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు ముత్తేపల్లి గ్రామంలోనిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలకు ముత్తేపల్లి గ్రామ ప్రజలు చుట్టుప్రక్కల గ్రామస్తులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వీర ముత్తప్ప స్వామి కృపాకటాక్షాలు ఆశీర్వాదం పొందారని గ్రామ ప్రజలు తెలిపారు







## జిల్లా ఇంచార్జి మంత్రికి ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్



**అనంతపురం, కలెక్టరేట్ ఏప్రిల్ 18 మనంన్యూస్ :** జిల్లా ఇంచార్జి మంత్రి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, పుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు జిల్లా పర్యటనకు విచ్చేసిన సందర్భంగా. అనంతపురంలోని ఆర్.అండ్.బి గెస్ట్ హౌస్ లో జిల్లా కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, పుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీజీ.భరత్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జగదీష్ ఎమ్మెల్యేలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ తుమ్మల మారమ్మకు ప్రత్యేక పూజలు



**గుడిబండ,ఏప్రిల్ 18,మనంన్యూస్:** మండల కేంద్రమైన గుడిబండ గ్రామ దేవత శ్రీ తుమ్మల మారమ్మ కు శుక్రవారం ప్రత్యేక పూజలు నీఫవహిం చినట్లు దేవస్తానం పూజారప్ప తిప్పే స్వామి తెలిపారు.ఉదయం అమ్మ వారికి వివిధ అభిషేకములు,కుంకుమర్చనలు జరిపి, వేప ఆకు,పూలులతో ప్రత్యేక అలంకరణ చేసి,నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతీ,తీర్థప్రసాదవినియోగం గవిం చారు. ఈ కార్యక్రమంలో ఈ ప్రాంత భక్తులే కాక బెంగళూరు, తుమకూరు, మధుగిరి, సిరా, హిరియురు,చళ్ళకేర, పావగడ, మడకశిర నియోజక వర్గంలోని వివిధ ప్రాంతాల నుంచిభక్తులుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గంగంపల్లిలో పీస్ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం..

**గోరంట్ల ఏప్రిల్ 18 మనంన్యూస్** : గోరంట్ల మండలం గంగంపల్లి పంచాయతీ పరిధిలోఎగువ గంగంపల్లి గ్రామంలోని సచివాలయం దగ్గర పీస్ వెల్ఫేర్ సొసైటీ మరియు అరోమా హెల్త్ కేర్ వారి సంయుక్త సౌజన్యంతో పాఠశాల పిల్లలకు గ్రామ ప్రజలకు ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహించారు. ఆందులోదాదాపు 50 మందికి కంటి చికిత్సలు చేసారు.శుక్లమ్ ఆపరేషన్ చేయించుకునేందుకు మొత్తం 23 మంది ఎంపికయ్యారు. ఈ శిబిరంలో డాక్టర్ బొగ్గు సురేష్, వారి వైద్య బృందం సభ్యులు షానవాజ్, సుధాకర్,సాయి మోహన్, అమృత వర్షిణి, సాయి లీలా, ప్రత్యూష ఆంబే వెంకటేష్ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినారు. అదే విధంగా ఇలాంటి వైద్య శిబిరాలు త్వరలో అన్ని ఇతర గ్రామాలలో కూడా నిర్వహిస్తామని పిఆర్ఓ షానవాజ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వైద్య సిబ్బందికి మాజీ టీడీపీ సర్పంచ్ నరసింహులు భోజనం వసతి ఏర్పాటు చేసారు,




# అందరి సమన్వయంతో సమగ్రాభివృద్ధి..

– కూటమినేతల క్రియాశీలక సమావేశంలో జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టిసి వరుణ్



**అనంతపురం, ఏప్రిల్ 18 మనంన్యూస్ :** అందరి సమన్వయంతో కూటమి ప్రభుత్వంలో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు జనసేన పార్టీ తన వంతు క్రియాశీలక పాత్ర పోషిస్తుందని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టీసీ వరుణ్ అన్నారు. శుక్రవారం అనంతపురం ఆర్ అండ్ బి అతిథి గృహంలో కూటమి పార్టీల సమన్వయ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఇన్చార్జి మంత్రి, ఆంధ్ర ప్రదేశ్ పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్‌కు పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కూటమి నేతల మధ్య వివిధ అంశాలు విస్తృతస్థాయి చర్చకు వచ్చాయి. జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ మాట్లాడుతూ.. పొత్తు ధర్మంలో భాగంగా కూటమి ప్రభుత్వ బలోపేతానికి ఎల్లప్పుడూ జనసేన పార్టీ కట్టుబడిఉంటుందన్నారు.తమ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలే శిరోధార్యమని ఉద్ఘాటించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంకల్పాన్ని ప్రతిబింబించేలా జనసేన పార్టీ పనిచేస్తుందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీకి సముచిత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో కూటమి ప్రభుత్వానికి జనసేన పార్టీ నుంచి అందిస్తున్న సహకారం పట్ల అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలు హర్షం వ్యక్తం చేయడం విశేషం. కార్యక్రమంలో జనసేనతెలుగుదేశం బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాప్తాడు నియోజకవర్గ సమస్యలపై మంత్రులకు వినతి

- విద్యుత్, రెవెన్యూ, బీసీ సంక్షేమ శాఖలపై ఎమ్మెల్యే సునీత వినతులు
- మడకశిరలో మంత్రులు గొట్టిపాటి, అనగాని, సవితలను కలిసిన సునీత
- ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించిన మంత్రులు



**అనంతపురం, ఏప్రిల్ 18 మనం న్యూస్:** రాప్తాడు నియోజకవర్గంలో పలు సమస్యల్ని పరిష్కరించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత మంత్రులకు వినతి పత్రాలు అందజేశారు. మడకశిర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు క్యాంప్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం రహదారులు భవనముల శాఖ విశ్రాంతి భవనంలో జరిగిన రివ్యూ మీటింగ్ లో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో పాల్గొన్న విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మలను ఎమ్మెల్యే సునీత కలిశారు. నియోజకవర్గంలో కొత్త విద్యుత్ సబ్ స్టేషన్లు, విద్యుత్ లైన్ల మార్పు, నియోజకవర్గంలో సోలార్ హబ్ ఏర్పాటు, విధ్యుత్ సిబ్బంది నియామకం వంటి అంశాలను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు విజ్ఞప్తి చేశారు. మండలాల్లోని పలు గ్రామాల్లో 10 హెచ్.వి లైన్ నుంచి 25హెచ్.వికి మార్చడంతో పాటు చెన్నేకొత్తపల్లి మండల పరిధిలో బీడుగా ఉన్న సుమారు 4 వేల ఎకరాల్లో.. సోలార్ హబ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కనగానపల్లి మండలంలో సోలార్, పవన విద్యుత్ పరిశ్రమలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. నియోజకవర్గ వ్యాప్తంగా సిబ్బంది ఖాళీలు, సచివాలయం జెఎల్ఎం గ్రేడ్–2 ఖాళీలను భర్తీ చేయడానికి 40 ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు అవసరమని విజ్ఞప్తి చేశారు. మరోవైపు రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ను కలిసి నియోజకవర్గంలో ఇంటి పట్టాలు, అందుకు అవసరమైన స్థల సేకరణ గురించి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో రాచానపల్లి సర్వే నెం.34–1 నందు, ఒక ఎకరం భూమి విలువ 22 లక్షల ప్రకారం నిర్ణయించి.. 8మంది రైతుల నుండి 20ఎకరాలు భూ సేకరణ చేసి ఆ 8మంది రైతులకు డబ్బులు చెల్లించ లేదన్నారు. ప్రస్తుతం ఆ రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం పరిహారం చెల్లించాలని కోరారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితను కలిసి బీసీ హాస్టల్స్, ఎంజేపీ, మోడల్ పాఠశాలల్లో విద్యార్థులకు తగినన్ని బాత్ రూమ్ లు, టాయిలెట్స్, వంట గదులు లేకపోవడం వంటి వాటిపై వినతి పత్రం అందజేశారు. రామగిరి మండల కేంద్రంలో కొత్త బీసీ హాస్టల్ భవనం నిర్మించడంతో పాటు నసనకోట ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ కోర్సులు మంజూరు చేశారని.. ఈ ఏడాది నుంచి తరగతులు ప్రారంభించుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే సునీత చేసిన విజ్ఞప్తుల మీద ముగ్గురు మంత్రులు సానుకూలంగా స్పందించారు. త్వరలోనే అన్ని సమస్యల్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



# ఎస్సీ వర్గీకరణకు సహకరించిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు



**గుంతకల్లు ఏప్రిల్ 18 మనం న్యూస్ :** దళితుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వతోనే సాధ్యపడుతుందని ఎస్సీ వర్గీకరణ బిల్లు మంత్రివర్గ మండలి ఆమోదంతో మరోసారి రుజువైందని గుంతకల్లు టిడిపి ఎస్సీ సెల్ నాయకులు చంద్రయ్య, మహాదేవ్,మల్లేష్, సురేంద్ర అన్నారు.ఈ సందర్భంగా టిడిపి ఎస్సీ సెల్ నాయకులు చంద్రయ్య, మహదేవ్,మల్లేష్,సురేంద్ర ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం స్వగృహం నందు కలిసి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కు, కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్ కు కేబినెట్ ఆమోదం తెలిపినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రిపవన్‌కళ్యాణ్‌కు,గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకు రుణపడి ఉంటామని అన్నారు. సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న షెడ్యూల్ కులాల (ఎస్సీ) వర్గీకరణ సంబంధించిన ముసాయిదా ఆర్డినెన్స్ ను రాష్ట్ర క్యాబినెట్ లోఆమోదంతెలిపినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నామని, షెడ్యూల్డ్‌కులాలలోని 59 ఉపకులాల మధ్య సామాజిక అంతరాయాలు, వెనుకబాటు తనం ఆధారంగావర్గీకరణచేపట్టిరని,ఇందుకు సంబంధించినగతంలోనియమిం చిన జస్టిస్ రాజు రంజన్ మిశ్రా ఏకసభ్య కమిషన్ నివేదిక, సుప్రీంకోర్టు తీర్పులను పరిగణంలోకి తీసుకోని, జాతీయ ఎస్సీ కమిషన్ సూచనల మేరకు ముసా యిదా ఆర్డినెన్సును సిద్ధం చేశారని తెలిపారు. ఈవర్గీకరణ ప్రకారం 59 ఉపకులాలను మూడు గ్రూపులుగావి భజించారనితెలిపారు. విద్య,ఉద్యోగా ల లో రిజర్వేషన్ ఫలాలుఅన్నిఉపకులాలకుసమానంగా అందేలా 200పాయింట్లరోస్టర్ విధానాన్ని అమలు చేయడం వర్షించదగ్గ విషయం అన్నారు. ఎస్సీ ఉప కులాలు ఏకీకృత సమానమైనపురోగతి కోసంఈనిర్ణయం తీసుకోవడం ద్వారా రాజ్యాంగ లక్ష్యాలను సాధించగలమనిభావిస్తున్నట్లు సంతోషం వ్యక్తం చేశారు.

# పరువు హత్యాలా? అహంకారపు అకృత్యాలా?

▪ తెలుగు రాష్ట్రాల్లో నానాటికి పెరిగిపోతున్న దురహంకారం హత్యలు ▪ కన్న ప్రేమను కాటికి పంపుతున్న కసాయి తల్లిదండ్రులు

▪ క్షణికవేశములో ప్రాణాలు తీస్తున్న కుల,మతోన్మాదులు ▪ విచక్షణ మరిచిన రాక్షసులుగా మారుతున్న రక్త సంబంధీకులు



**గార్లదిన్నె ఏప్రిల్ 18 మనంన్యూస్ :**
వేరే కులం, వేరే మతం వారిని ప్రేమించారన్న కారణంతోకొన్ని చోట్ల కూతుర్ని, మరికొన్ని చోట్ల ఆమె ప్రేమించినవాడిని బలితీసుకుంటున్న అమానుష దృశ్యాలు మన చుట్టూ నిత్య కృత్యంలా మారాయి,చిన్నతనం నుంచి ఎంతో అల్లారు ముద్దగా పెంచిన తమ పిల్లలని ఎదిగిన తరువాత తన ఇష్టానుసారం నచ్చిన వాడిన ప్రేమించి పెళ్లి చూసుకోవడం నేరంగా చూస్తున్న కొంత మంది తల్లిదండ్రులు పరువు అనే భ్రమలో విచక్షణ మరిచి ప్రవర్తిస్తున్నారు. పరువు హత్యలు అనే ముసుగులో కన్న వారిని క్రూరంగా చంపు కుంటున్నారు, ఇది పరువు కోసం కాదు – కుల దురహంకారపు అకృత్యం..తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన పరువు హత్యల పేరిట జరుగుతున్న దురహంకార హత్యలు – ఇది ప్రేమ మీద మాత్రమే దాడి కాదు, కులం, మతం, మనిషి మనుగడ మీద దాడి!మిర్యాల గూడలో ప్రణయ్, సూర్యాపేటలో కృష్ణా కేసులు మీడియా లోకానికి తెలిసినవే. కానీ ప్రతి రోజు ఇలాంటివి ఎన్నో సమాజంలో జరుగుతున్నాయి.. అలాంటి వాటిల్లో ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు మావత్వానికి మాయని మచ్చగా, కుల, మతోన్మాదదానికి పరాకాష్టగా మారాయి..
అనంతపురం జిల్లా లో తండ్రి ,తన కూతురు వేరే కులంవాడినిప్రేమించిందనేకారణంతో దారుణంగా హత్య చేయడం హయత్ నగర్‌లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న చెల్లెలు కులాంతర వివాహం చేసుకుందని నడిరోడ్డుపై తమ్ముడు నరికి చంపడం చిత్తూరు జిల్లాలో ప్రేమించి మతాంతర వివాహం చేసుకున్న యువతి అనుమానాస్పద మృతి ఇలాంటివి ఎన్నో ఇటీవల కాలంలో మానవ సంబంధాలను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. రక్త సంబంధికులే రాక్షసుల్లా ప్రవర్తిస్తున్న సంఘటనలు నానాటికి పెరుగుతున్నాయి.. క్షణికవేశంలో చేస్తున్న పనులకు జీవితాంతం తమ కుటుంబాల లోను క్షోభను మిగిలిస్తున్నారు..
ఇది పరువు కాదు – పాశవికత్వానికి పరాకాష్ఠ !
వేరే కులం, వేరే మతం వారిని ప్రేమించారని కన్న పిల్లలని చంపడం పరువా? కాదు మానవత్వానికి మాయని మచ్చ, ఆటవిక క్రూరత్వానికి పరాకాష్ట, అది గౌరవం కాదు – అది ఓ క్రూరమైన అహంకారపు చీకటి కోణం, ఇలాంటి చర్యల వలన పరువు పెరగటం కాదు వున్న పరువు పోయి జీవితాంతం నేరస్థుడిగా మిగిలి కుటుంబాలకు క్షోభను మిగిలించడం తప్ప ఏమి ఉపయోగం ఉండదు
ఈ దురహంకార హత్యలకు ప్రధాన కారణాలు:
కుల, మత ఉన్మాదత్వం: వివాహం లేదా ప్రేమ సంబంధం కులాంతరంగా, మతాంతరంగా ఉంటే అది “ఇంటి పరువు”, “కుటుంబ గౌరవం”కు భంగం అని భావించి కుటుంబ సభ్యులే హత్యకు దిగే పరిస్థితులు ఎదురవుతున్నాయి.
సాంప్రదాయ ఆచారాలకు వ్యతిరేకంగా వ్యవహరించడం : యువత సాంప్రదాయాలు పాటించకుండా తమ అభిప్రాయాలను వ్యక్తీకరించినా, స్వేచ్ఛగా జీవించాలనుకున్నా పెద్దలు దాన్ని సహించలేక ఘోర నిర్ణయాలు తీసుకునే పరిస్థితి.
స్త్రీల స్వేచ్ఛపై నియంత్రణ : అమ్మాయి తనకు ఇష్టమైన వ్యక్తిని ప్రేమించడం, వివాహం చేసుకోవాలనుకోవడం వంటి విషయాలు కొన్ని కుటుంబాల్లో తట్టుకోలేరు. వారు తీసుకునే నిర్ణయాన్ని “అవమానంగా” భావించి హత్యలు చేస్తున్నారు
సామాజిక ఒత్తిడులు : “మీ ఇంటి పిల్ల పరువు తక్కువ పని చేసింది?” అన్న మాటలు వింటే తట్టుకోలేమనే భయం. తాతలు, పినతండ్రులు, బంధువుల మాటల వల్ల కుటుంబ పెద్దల గౌరవాన్ని కాపాడుకోవాలనే మానసిక స్థితిలో హింసకు పాల్పడుతున్నారు
అహంకారం మరియు సమాజ పట్ల భయం : “మా ఇంట్లో ఇలాంటివి జరుగటం సిగ్గు” అని భావించి, అది తప్పు కాకపోయినా పిల్లలపై కోపాన్ని పెంచుకొని ప్రాణాలు తీయడం
సహా జీవనం : సమాజం వీటిని ఒప్పుకోకపోవడం, కుటుంబ గౌరవం దెబ్బతింటుందనే భయం కూడా హత్యలకు దారితీస్తుంది.
అనుభవ శూన్యత, అసహనం : పెద్దలు, కుటుంబ సభ్యులు పిల్లల మానసిక స్థితిని, ప్రేమను, అభిప్రాయాలను ఆలోచనలను అర్థం చేసుకోలేకపోవడం.
ఎన్ని కఠినా చట్టాలు ఉన్నా – మారాల్సింది ఆలోచనా విధానం 302 ప్రకారం హత్య శిక్షార్హ నేరం. ఇలాంటి వాటికి తీవ్రమైన శిక్షలు ఉంటాయి కానీ సమాజంలో మనుషుల ఆలోచనా ధోరణి మారనంత కాలం ఎన్ని చట్టాలు వున్నా ఉపయోగం లేదు
ఈ దురహంకార హత్యలు నివారించడానికి కొన్ని మార్గాలు: అవగాహన కార్యక్రమాలు –ఆలోచనలు మారితేనే సమాజం మారుతుంది . కుటుంబాలలో, పాఠశాలల్లో, గ్రామస్థాయిలో ప్రేమ, సంబంధాలు, వివాహ స్వేచ్ఛ, వ్యక్తిగత హక్కులపై అవగాహన కల్పించాలి.
“పరువు” అన్నది ప్రాణాల కంటే పెద్దది కాదని తెలియ చేయాలి
కఠిన చట్టాలు శిక్షలు ,పరువు హత్యలకు ప్రత్యేక చట్టాలు రూపొందించాలి.అతి త్వరగా విచారణలు జరిపి శిక్షలు అమలు చేయాలి.దోషులెవ్వరైనా క్షమించరాదని న్యాయవ్యవస్థ స్పష్టంగా చాటాలి. తల్లిదండ్రులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించడం పిల్లలపై పట్టు కాదు, ప్రేమతో బంధం అవసరమని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి.తల్లిదండ్రులు పిల్లల అభిప్రాయాలను వినే పరిస్థితిని కల్పించాలి యువతకు అవగాహన కల్పించడం: ప్రేమ, వయసు, అర్థం చేసుకోవడం, సంయమనం అనే అంశాలపై ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వాలి.సంబంధాల్లో స్పష్టత, బాధ్యత అనే భావనలు నేర్పాలి.మహిళల సాధికారత అమ్మాయిలకు స్వేచ్ఛ, విద్య, ఆత్మవిశ్వాసం ఇవ్వాలి.వారు తమ నిర్ణయాలు తీసుకునే ధైర్యాన్ని కలిగి ఉండాలి.మత, కుల సంఘాల నేతలతో చర్చలు కుల సంఘాలు, మత నాయకులు ప్రగతిశీలమైన సందేశాలు ఇచ్చేలా ఒత్తిడి తేవాలి మతాల పేరుతో హింసను ప్రేరేపించే కార్యక్రమాలు నియంత్రించాలి.మీడియా బాధ్యత హత్యలకు గౌరవ హత్యలు అనే మాటలు వాడకూడదు.స్పష్టంగా “పాశవిక హత్య”,“వికృతఆలోచన”అనేరూపంలో చూపించాలి.బాధితులను నిందించే తీరు విడిచిపెట్టాలి.
క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించడం :
గ్రామాల్లో, క్షేత్ర స్థాయిలో వీటి పట్ల స్వచ్ఛంద సంస్థలు, పోలీస్లు మొదలైన వారు వీటి పట్ల అవగాహన కల్పించాలి ఈ మార్గాలు సమగ్రంగా అమలవుతే పరువు హత్యలు అరికట్టగలము. పరువు కోసం ప్రాణాలు తీసే సమాజం కన్నా ప్రేమకోసంప్రాణాలుకాపాడే సమాజమే అవసరం. కులం, మతం కంటే ముందు మనమంతా మనుషులం అని గుర్తుంచుకోవాలి.. ఏ కులం, మతం కూడా ప్రేమను ద్వేషించ చదు చంపమని చెప్పదు, మనిషి ఏర్పరుచుకున్న పరువు అనే భ్రమలో విచక్షణ మరిచి కొందరుఆడుతున్న వికృత క్రీడలు ఇవి ఏ సమాజము వీటిని హర్షించదు



**జి. అజయ్ కుమార్**

# ఎస్.పి.ఎల్ ఫైనల్ మ్యాచ్ విజేతగా నెల్లూరు రూరల్ కింగ్స్ టీం

### అభినందించిన ఎంపీ అంబిక



**అనంతపురం ఏప్రిల్ 18 మనం న్యూస్ :**
నెల్లూరు జిల్లాలోని నెల్లూరు క్రికెట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆంధ్రా స్టేడియంలో అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సింహపురి ప్రీమియర్ లీగ్ (ఎస్. పి. ఎల్) ఫైనల్ మ్యాచ్ లో నెల్లూరు రూరల్ కింగ్స్ టీం విజేతగా నిలిచింది. ఈ ఫైనల్ మ్యాచ్ కు ముఖ్య అతిథిగా పార్లమెంట్ సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ హాజరయ్యారు.రాయల్ ఛాలెంజర్స్ గుడూరు నెల్లూరు రూరల్ కింగ్స్ మధ్య ఉత్కంఠభరితంగాజరిగిన ఫైనల్ పోరులో నెల్లూరు రూరల్ కింగ్స్ విజేతగా నిలవడం హర్షదాయకమనిఎంపీ పేర్కొన్నారు.సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డిచంద్రమోహన్ రెడ్డి , నె ల్లూరురూరల్ శాసన సభ్యుల సోదరులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.ఈ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన వంశీ కి, స్టేడియం సిబ్బందికి,టోర్నమెంట్ఇతర స్పాన్సర్లకు ఎంపీ అంబికాలక్ష్మీనారాయణప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.







# అర్ధరాత్రి జిల్లాలో పోలీసింగ్‌ను క్షుణ్ణంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ జగదీష్



**అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 18 మనంన్యూస్** : అసంతపురం నగరంలోని వివిన ప్రాంతాలు, కూడళ్లతో పాటు జాతీయ రహదారి – 44 పై కలియ తిరిగాడుతను జారీ చేస్తున్న ఆదేశాలు, ఉత్తర్వులు ఏ మేరకు అమలవుతున్నాయి ? తనకు కాగితాలలో చూపుతున్న పనితీరు క్షేత్ర స్థాయిలో ఎలా ఉందో చెక్ చేశారువాహనాల తనిఖీ, నైట్ బీట్స్, ఎన్ఫోర్స్మెంట్ వర్క్, డ్రంకన్ డ్రైవ్, అనుమానితుల చెకింగులు, రోడ్డు సేఫ్టీపై చర్యలు, టోల్ గేట్ల వద్ద ఎలాంటి జాగ్రత్థలు తీసుకున్నారు.ఆయా విధుల్లో ఉన్న పోలీసులు ఎంత వరకు అప్రమత్తంగా ఉంటూ ప్రజల భద్రత, వారి మాన, ధన, ప్రాణాలకు ఎంత వరకు భరోసాగా పోలీసులు ఉంటున్నారో ఫీల్డ్ లో పరిశీలించారు



# ఉషశ్రీ చరణ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన వైసీపీ నాయకురాలు చౌళూరు మధుమతి రెడ్డి



**హిందూపురం ఏప్రిల్ 18 (మనం న్యూస్):** జిల్లా ఇన్‌ఛార్జ్ ఉషశ్రీ చరణ్ ను శనివారం పెనుకొండ పార్టీ కార్యాలయంలో వైసీపీ నాయకురాలు చౌళూరుమధుమతిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రస్తుత హిందూపురం రాజకీయాల పరిస్థితుల గూర్చి చర్చినట్లు తెలిసింది.ఈ కార్యక్రమంలో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీటీసీ కృష్ణ వేణి ,ఎంపీపీ రత్నమ్మ భర్తగంగాధరప్ప,మాజీ సింగిల్ విండో రంగనాథ్,సడ్లపల్లి బాబు రెడ్డి,సుధాకర్ రెడ్డి,తుమకుంట చంద్ర,వాసు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా మద్దతు

**హిందూపురం టౌన్ ఏప్రిల్ 18 మనంన్యూస్** : పట్టణంలో వేలాది మంది ముస్లిం సోదరులు చేపట్టిన నిరసన కార్యక్రమంలో పార్టీ తరుపున మద్దతు తెలుపుతూ భారీ నిరసన ర్యాలీలో జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ, హిందూపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ దీపికా వేణు రెడ్డి, వైకాపా నాయకురాలు మధుమతి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ గని పాల్గొని మద్దతు పలికారు.ఆదే విధంగా దీపికా వేణు రెడ్డి ఆధ్వర్యంలో ఈ నిరసన ర్యాలీలో పాల్గొన్న ముస్లిం సోదరులకు పెద్ద ఎత్తున వాటర్ బాటిల్లు, అరటి పండ్లను పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలోవైయస్ఆర్సీపీనాయకులు,పార్టీశ్రేణులుపెద్దఎత్తున పాల్గొన్నారు.

